## ఎమ్మెల్యే దాతృత్వం



కుత్బుల్లాపూర్ (చైతన్య గళం):

గత డిసెంబర్ లో కుక్క కాటుకు గురయ్యిన నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ 27వ వార్డ్ భండారి లేఔట్ కి చెందిన నిజాంపేట్ 27వ డివిజన్ భండారి లేఔట్ లో పెండింగ్ ఉన్న పనులగురించి ఎమ్మెల్యేని కార్పొరేటర్ జ్యోతి కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు కలవగా రోడ్ నెంబర్ 9 వేగా అపెక్స్ అపార్ట్మెంట్ లో అద్దెకుంటున్న శ్రీకాంత్ నాగ సాయి దంపతుల ఒక్కగానొక్క కుమార్తె డిసెంబర్ 2023 లో పార్క్ లో కుక్క కాటుకు గురవ్వగా చిన్న ఉద్యోగంతో 40 వేల హాస్పిటల్ బిల్ భారమని చెప్పగా కార్పొరేటర్ , కాలనీ అధ్యక్షులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా ఆర్థిక సాయంగా 25,000 ఇస్తామని చెప్పారు తర్వాత ఎలక్షన్స్ పనుల్లో ఉండి ఈ రోజు కలిసినప్పుడు ఇవ్వటం జరిగింది.తమ పాపకి జరిగిన సంఘటన కార్పొరేటర్ కాలనీ ప్రెసిడెంట్ ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా సానుకూలంగా స్పందించి హాస్పిటల్ ఖర్చులనిమిత్తం అయన వంతుగా 25,000 రూపాయలు ఆర్థిక సహాయం చేశారు.ఎమ్మెల్యే కార్పొరేటర్ ద్వారా 6 నెలల ముందు ఇచ్చిన మాటకి డబ్బులు ఇచ్చి యోగక్షేమాలు అడిగారు మరియు పాపని మంచి చదువులు చదివించి ఉన్నత స్తాయికి చేర్చాలని జాగ్రత్తగా చూసుకోవాలని చెప్పారు.ఈ కార్యక్రమంలో కాంతారావు, విజయ రవీంద్రబాబు, రోజా, లక్ష్మీకుమారి, రవి శ్రీనివాస్ మరియు కాలనీ సభ్యులు కూడా పాల్గొన్నారు.సోమశ్రీ వాళ్ళ తల్లి తండ్రులు ఎమ్మెల్యే కి కార్పొరేటర్ కి కాలనీ అధ్యక్షులకి కృతజ్ఞతలు తెలుపుతూ,ఎమ్మెల్యే చేసిన ఈ సహాయం వారి జీవితాంతం మరవము అని తెలిపారు.

## సూరా నాయక్ మృతి విచారకరం

**-మల్రెడ్డి నిరంజన్ రెడ్డి**




మంచాల జూన్ 29 (చైతన్య గళం):

మంచాల మండలం బోడకొండ గ్రామ మాజీ సర్పంచ్ బిచ్చు నాయక్ తండ్రి జాటోత్ సూరా నాయక్ మరణించిన సమాచారం స్థానిక నాయకుల ద్వారా తెలుసుకున్న తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సభ్యులు, ఇబ్రహీంపట్నం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ఆదిభట్ల మున్సిపాలిటీ చైర్మన్ మల్రెడ్డి నిరంజన్ రెడ్డి బోడకొండ గ్రామానికి విచ్చేసి పార్థివదేహం పై పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించి, కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు కుటుంబ సభ్యులను ఓదార్చారు , ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చందు నాయక్,నాయకులు మల్లేష్ ముదిరాజ్ ,శ్రీనివాస్ నాయక్, పాండు నాయక్ ,బిచ్చు నాయక్, రాజు నాయక్, హిరా లాల్ నాయక్, ప్రదీప్ రెడ్డి, మహేష్ గౌడ్, ధనరాజ్, శివ గౌడ్, బోడకొండ గ్రామస్తులు, బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.

## అసవుద్దీన్ ఓవైసీ సభ్యత్వాన్ని రద్దు చేయాలి

బడంగ్ పేట్ 29, జూన్ (చైతన్య గళం):



ఓవైసీ పార్లమెంట్ సభ్యత్వాన్ని రద్దుచేసి కఠినంగా శిక్షించాలని బిజెపి రాష్ట్ర నాయకులు నారోజు కుమారస్వామి చారి అన్నారు . ఈ సందర్భంగా అల్మాస్ గూడలో విలేకరుల సమావేశం లో కుమారస్వామి చారి మాట్లాడుతూ భారత పార్లమెంట్ లో జై పాలస్తీనా అని అన్నా అసవుద్దిన్ ఓవైసీని భారత అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు సుమోటోగా కేసు నమోదు చేసి ఆర్టికల్ 102 ప్రకారం విదేశాన్ని కీర్తించినందుకు అతడి భారత పార్లమెంట్ సభ్యత్వం రద్దు చేయాలని కోరారు.భారత రాజ్యాంగంలోని 102 డి పార్లమెంట్ సభ్యుల వేటు గురించి సభ్యుల విధివిధానాలను తెలియజేస్తుందన్నారు ఆర్టికల్ 102 క్లాస్ డి చట్టసభలో సభ్యులు ఎవరైనా భారత పౌరులు కాకుండా వేరే దేశానికి విధేయతను ప్రకటించిన జై పాలస్తీనా జై పాకిస్తాన్ లాంటి నినాదాలను చట్టసభలో చేసిన ఆ సభ్యుడు పైన పార్లమెంట్ వేటు వేయవచ్చునని వారి ఎన్నిక రద్దు అవుతుందని ఈ అధికారం పార్లమెంటుకు ఉన్నందని తెలియజేశారు పార్లమెంట్ స్పీకర్ ఓన్ బిల్లా దీనిపైన ప్రత్యేక దృష్టి సాధించి రాష్ట్రపతి ద్రౌపతి మురుముర్రు మరియు భారత అత్యున్నత న్యాయస్థానం సుమోటోగా కేసు స్వీకరించి విచారించి వెంటనే పార్లమెంటు సభ్యత్వాన్ని రద్దు చేయాలని కోరారు అదేవిధంగా రెండో స్థానంలో నిలిచిన మాధవి లతకు సభ్యత్వాన్ని ఇవ్వాలని

## కార్యకర్తల కుటుంబాలను పరామర్శించిన వంశీచంద్ రెడ్డి



కడ్తాల్ జూన్ 29 (చైతన్య గళం):

రంగారెడ్డి జిల్లా , కడ్తాల్, మాడ్గుల్ :- ఇటీవల రోడ్డు ప్రమాదంలో, అనారోగ్యంతో మృతి చెందిన ముద్విన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,మాజీ సర్పంచ్ ఈర్లపల్లి యాదయ్య కుటుంబాన్ని సిడబ్ల్యూసి ప్రత్యేక ఆహ్వానితులు, ఏఐసిసి కార్యదర్శి, కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే చల్లా వంశీచంద్ రెడ్డి పరామర్శించి బాధిత కుటుంబానికి 10 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు, అనంతరం అనారోగ్యంతో మృతి చెందిన అప్పారెడ్డి పల్లి గ్రామానికి చెందిన గౌరవరం లక్ష్మారెడ్డి పార్థివ దేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాట నర్సింహ్మా,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ భట్టు కిషన్ రెడ్డి, జడ్పీటీసీ ప్రభాకర్ రెడ్డి,డిసిసి ప్రధాన కార్యదర్శి గూడూరు శ్రీనివాస్ రెడ్డి,అమనగల్లు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జగన్,మాజీ జడ్పీటిసి శ్రీనివాస్ రెడ్డి,యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు తక్కళ్ళపల్లి శేఖర్,పుస్తకాల రాహుల్, నాయకులు వెంకటేష్ గుప్త, హిరాసింగ్,జహీంగీర్ బాబా, అజీమ్,రవికిరణ్ రెడ్డి, కృష్ణా నాయక్,లక్ష్మయ్య, శాబోద్దిన్, రమేష్ నాయక్, ఆనంద్ నాయక్, సురేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు , తదితరులు పాల్గొన్నారు.

## సాయిచందు వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పించిన మాజీ మంత్రి,మాజీ ఎంపీ



మలిదశ ఉద్యమ నాయకుడు గాయకుడు రాష్ట్ర గిడ్డంగుల సంస్థ మాజీ చైర్మన్ సాయి చంద్ ప్రథమ వర్ధంతి సందర్భంగా జరిగిన సంస్మరణ సభలో మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి మరియు మాజీ రాజ్యసభ సభ్యులు రావుల చంద్రశేఖరరెడ్డి లు పాల్గొని నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా పాలమూరు కరువు,ప్రజల దీనస్థితి గూర్చి పూర్తి అవగాహన కలిగిన సాయి చంద్ తమ ప్రాంత ప్రజల కష్టాలు పోవాలని తన ఆట పాటలతో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు క్రియాశీలక పాత్ర పోషించిన తీరు మరువలేనిదని అన్నారు.చట్ట సభలలో అడుగుపెట్టాలి అన్న తన కోరిక తీరకముందే మనల్ని విడిచివేళ్ళడం బాధకలిగించిందని మనప్రాంత వాసిగా రజనీసాయిచంద్ కు అండగా ఉంటాం అని అన్నారు.రావుల చంద్రశేఖరరెడ్డి ఆయన చిత్రపట్టానికి పూలమాలలు సమర్పించి ఘనంగా నివాళులు అర్పించారు.

## డి.ఎస్ కు ఘన నివాళి



హైదరాబాద్ 29, జూన్(చైతన్యగళం):

కాంగ్రెస్ పార్టీ మాజీ పీసీసీ అధ్యక్షులు డి శ్రీనివాస్ పార్థివదేహానికి పుష్పాంజలి ఘటించిన బిజెపి నాయకులు గాజులరామారం జిహెచ్ఎంసి కార్పొరేటర్ రావుల శేషగిరిమరియు లికుత్బుల్లాపూర్ నియోజకవర్గ బిజెపి కన్వీనర్ శేఖర్ యాదవ్

## ఘనంగా అనుగ్రష్టమి అనుఘాదేవి దత్తవ్రతం

**-మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి**
**-TPCC ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ మాజీ చైర్మన్,అంతర్జాతీయ ఆర్యవైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త**

ఎల్బీనగర్ 29, జూన్ (చైతన్యగళం) :


ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్ర మహిళా విభాగ ఆధ్వర్యంలో కొత్తపేటలో శ్రీ కన్యకా పరమేశ్వరి దేవాలయం లో శ్రీ అనుగ్రష్టమి అనుఘా దేవి దత్తవ్రతం లో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు TPCC ప్రచార కమిటీ రాష్ట్ర కో- కన్వీనర్ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ అంతర్జాతీయ ఆర్యవైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త మరియు IVF సెంట్రల్



అడ్వైజరి బోర్డ్ చైర్మన్ గంజి రాజమౌళి గుప్త ఈ కార్యక్రమంలో 1500 మంది మహిళా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ మహిళ విభాగ్ ఆధ్వర్యంలో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయం అని మహిళలు అందరూ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలి అని , రైతులు అందరూ పాడి పంటలతో సుఖ సంతోషాలతో ఉండాలని ఆయన ఆకాంక్షించారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అన్ని వర్గాల ప్రజలు బాగుండాలని, గణపతి సచ్చిదానంద స్వామి ఆశీస్సులు అందరి మీద వుండాలి అని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో అతిథులు గా నటుడు పసునూరి శ్రీనివాసు , MLC బొగ్గరపు దయానంద, కొత్తపేట కార్పొరేటర్ నర్సింహా గుప్త , యాక్టర్ టార్జాన్ , అడిషనల్ DCPవిజయ్ కుమార్ , ఇమ్మడి శివ కుమార్ ఈకార్యక్రమంలో IVF జిల్లా అధ్యక్షులు మహిళ సోదరీమణులు తదితరులు పాల్గొన్నారు.

## మెరుగైన సేవలే చిరస్థాయి గుర్తింపునిస్తాయి

**-సర్పంచుల సంఘం వనపర్తి జిల్లా మాజీ అధ్యక్షుడు ఆవుల చంద్రశేఖర్**



వనపర్తి జూన్ 29 (చైతన్య గళం):

విధి నిర్వహణలో మెరుగైన సేవలందించే అధికారులకు ప్రజలలో మంచి గుర్తింపు ఉంటుందని సర్పంచుల సంఘం వనపర్తి జిల్లా మాజీ అధ్యక్షుడు అన్నారు.శనివారం వనపర్తి మండలం చందాపూర్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న అధ్యాపకుడు అస్కనీ శాంతన్న పదవి విరమణ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.పదవీ విరమణ పొందుతున్న ఉపాధ్యాయుడు అస్కని శాంతన్నను చంద్రశేఖర్ ఘనంగా సన్మానించారు. ఈ సంధర్భంగా చంద్రశేఖర్ మాట్లడుతూ ప్రతి ఉద్యోగికి పదవి విరమణ ఉంటుందని వారు అందించిన సేవలు చిరస్థాయిగా నిలిచిపోతాయన్నారు. పదవి విరమణ పొందిన ఉపాధ్యాయుడు శాంతన్న శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో ఆనందంగా గడపాలని భగవంతుడు అతనికి ఆయురారోగ్యాలు ఇవ్వాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసి చైర్మన్ రాములు యాదవ్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, పూర్వ విద్యార్థులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి ధర్మపురి శ్రీనివాస్ మృతి కాంగ్రెస్ పార్టీకి తీరనిలోటు

**-ఎమ్మెల్యే వనపర్తి మేఘా రెడ్డి**



వనపర్తి జూన్ 29 (చైతన్య గళం):

కాంగ్రెస్ పార్టీకి అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పీసీసీ అధ్యక్షుడిగా, మంత్రిగా కాంగ్రెస్ పార్టీకి ఎనలేని సేవలందించిన ధర్మపురి శ్రీనివాస్ మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.సుదీర్ఘకాలం కాంగ్రెస్ పార్టీ పటిష్టత కోసం ఆయన ఎనలేని సేవలు అందించారని ఆయన గుర్తు చేశారు.తెలంగాణ ఉద్యమ సమయంలోను ఆయన తన ప్రత్యేకతను చాటుకున్నారాన్నరు.ఈ సందర్భంగా మృతుడు డి శ్రీనివాస్ ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.

